# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు దరఖాస్తులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 186 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట




# ఇవిఎం గోదాంల పరిశీలన

### కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి కలెక్టరేట్ ప్రక్కన ఉన్న ఈవిఎం గోదాంలను సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నెలవారి పరిశీలనలో భాగంగా గోదం చుట్టు కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు పోలీస్ అధికారులతో 24 గంటల పాటు గట్టి బందోబస్తును ఏర్పాటుచేసినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరిసర ప్రాంతాలను పర్యావేక్షణ చేయాలని సూచించారు.

✻ జిల్లా జడ్జిని మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్

సిద్దిపేట కలెక్టర్ హైమావతి జిల్లా కోర్టులో జడ్జి రమాదేవిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. కలెక్టర్ హైమావతి నూతన కలెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన తరుణంలో సోమవారం జిల్లా కోర్టు భవనంలో జిల్లా జడ్జి చాంబర్‌లో జిల్లా జడ్జి రమాదేవిని మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందచేశారు. ఈసందర్భంగా ఇరువురు కలెక్టర్. జిల్లా జడ్జిలు జిల్లా కు సంబంధించిన విషయాలపై చర్చించుకున్నారు.

✻ నేషనల్ పంచాయతీ అవార్డుల కొరకు అన్ని గ్రామపంచాయతీలు పోటీలో పాల్గొనాలి కలెక్టర్

జాతీయ పంచాయతీ అవార్డుల కొరకు అన్ని గ్రామపంచాయతీలు పోటీల్లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా.మండల అధికారుల శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలసి సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవార్డులు, ప్రశంసలు, సమర్ధవంతంగా పనిచేసేందుకు ఏంతో ప్రోత్సాహం అందిస్తాయన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామం ఏదో థీమ్‌లో అప్లయ్ చేయాలన్నారు. ప్రతి మండలం అన్ని విభాగాల్లో పోటీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమంలో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఈత, మునగ, మొక్కలు నాటాలని తెలిపారు.కొత్తగా వేసిన సిసి రోడ్లు, ఇరువైపుల ప్లానిటేషన్ చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఇందిరమ్మ ఇళ్లలో పెమెంట్‌లో ఏలాంటి ఆపోహాలు ఉన్న తొలగించాలన్నారు. లబ్దిదారులకు నమ్మకం కలిగించి వారు ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సాహం కల్గించాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పి సిఈఓ రమేశ్, డిఆర్‌డిఓ జయదేవ్, డిపిఓ దేవకి. హౌజింగ్ పిడి దామోదర్‌రావు. ఎంపిడిఓ, ఎపిఎంలు పాల్గొన్నారు.



# డయేరియా వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు




### కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** డయేరియా (అతిసార) వ్యాధి బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా 2025 క్యాంపెయిన్ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 05 సంవత్సరాల చిన్నారులు ఈ అతిసార వ్యాధి బారిన పడే అవకాశం ఉందని, వారి విషయంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, క్రమం తప్పక చేతులు పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. సురక్షిత మంచినీరు తీసుకోవాలని సూచించారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల డయేరియా ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. డయేరియా నివారణ చర్యల్లో శుద్ధినీటి సరఫరా, హైజిన్ మెరుగుదల, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, అవగాహన కార్యక్రమాలపై ప్రత్యేక ఫోకస్ చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశా సూపర్వైజర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ క్యాంపెయిన్ ద్వారా పిల్లలు, గర్భిణీలు, వృద్ధులలో డయేరియా కేసులు పూర్తిగా తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా 5 సంవత్సరాలు వయస్సున్న పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పారిశుధ్యం, వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు తరచూ చేతులను సబ్బుతో కడగాలని సూచించారు. నిల్వ ఉంచిన ఆహారాలు తినొద్దని, పరిశుభ్రమైన మంచినీరు త్రాగాలని తెలిపారు. డయేరియా వ్యాది సోకితే తక్షణమే వైద్యుల ను సంప్రదించి వైద్య సేవలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, ఆర్డిఓ రవి, వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని రాష్ట్రానికి మంచి పేరు తేవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు ఆకాంక్షించారు. సోమవారం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 39 వ అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా ఒలంపిక్ రన్ ను జయశంకర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జయశంకర్ విగ్రహం నుండి అంబేద్కర్ స్టేడియం వరకు సాగిన రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఒలంపిక్ డే మనలో క్రీడా స్ఫూర్తిని కొనసాగిస్తుందని, ఆరోగ్యపరమైన జీవనశైలిని ప్రోత్సహించే విదంగా ఉంటుందన్నారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని రాష్ట్రానికి, దేశానికి గౌరవాన్ని తీసుకు రావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, మాజీ కౌన్సిలర్లు ముంజల రవీందర్, దాట్ల శ్రీనివాస్, క్రీడాకారులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జెడిఎంకు వినతి పత్రం ఇచ్చిన రైతు సంఘాల నాయకులు



**ప్రజాపక్షం /వరంగల్ ప్రతినిధి :** వరంగల్ వ్యవసాయ మార్కెట్లో అమలవుతున్న ఈ నామ్ పద్ధతిని రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్, అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు ,అఖిల భారత కిసాన్ సంఘటన్ సుధ ,మల్ల భాస్కర్, అఖిల భారతం కిసాన్ సంయుక్త సభ జిల్లా కన్వీనర్ వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు. మార్కెటింగ్ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ కు రైతు సంఘాల నాయకులు కలిసి వినతి పత్రం సోమవారం అందజేశారు. వ్యవసాయ మార్కెట్ లో ని పసుపు యార్డులో గత కొంతకాలంగా అమలవుతున్న ఈ నామ్ విధానం ద్వారా రైతులు నష్టపోతున్నారని కావున దీనిని రద్దు చేయాలని జేడీఎంని వారు కోరారు. ఒకసారి బిడ్డింగ్ అయిన తర్వాత రైతు తెచ్చిన సరుకులు వ్యాపారి కొనకపోతే మరోసారి బిడ్డింగ్ చేసే అవకాశం లేనందువల్ల రైతు మరుసటి రోజు వరకు అక్కడే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనివల్ల రైతుకు నష్టం జరుగుతోందన్నారు. ఒకవేళ రైతుకు అనుకున్నంత ధర రాకపోవడంతో చేసేదేమీ లేక మళ్లీ మరుసటి రోజు ఉండడం ఎందుకని తక్కువ ధరకే అమ్ముకొని పోతున్నారని ఈ విధానం వ్యాపార వర్గాలకు అనుకూలంగా ఉందని వారు అన్నారు. రైతు ఉత్పత్తులకు ఎంత ధర పలికిందనేది వ్యాపారులు చెప్పేంతవరకు వారికి తెలియడం లేదన్నారు. రైతు ఉత్పత్తులను వ్యాపారులు కొనుగోలు చేయకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇదే కాక మార్కెట్లో రెండోసారి బిడ్డింగ్ ఏర్పాటు చేయాలని లేదా ఈ నామ్ పద్ధతిని రద్దుచేసి గత పాత పద్ధతిని అమలు చేయాలని సంఘాల నాయకులు కోరారు.

## మొక్కలతో మానవాళికి మనుగడ

**ప్రజాపక్షం/వేలేరు :** రాబోయే తరానికి మొక్కలపెంపకంతో మానవాళికి మనుగడ ఉంటుంది కానీ డ్రగ్స్, గంజాయి వాడకం వలన మానవాళి మనుగడే అంతమౌతుందని ఎసై ఎ సురేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం,వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సోమవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంశివారులోని గురుకుల పాఠశాలలో డ్రగ్స్ నివారణ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ రౌతు అజయ్‌కుమార్ ఆద్వర్యంలో థీమ్ ఆఫ్ ది ప్లాంటేషన్,హీల్ యువర్ మైండ్ ఆండ్ ప్లాంట్ ఎ ట్రీ,సే నో టు డ్రగ్స్ కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా మండవిధ్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి,ఎసై ఎ సురేష్ హాజరై పాఠశాల ఆవరణలో పాఠశాల సిబ్బందితో మొక్కలు నాటిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేషంలో పాఠశాల విధ్యార్థులకు మొక్కలు నాటడం వలన కలిగే ప్రయోజనాలను గూర్చి వివరించడమేకాకుండా డ్రగ్స్, మత్తుపదార్థాలు వాడకంపై జరిగే అనర్థాల గూర్చి వివరిస్తూ నేటి ఆధునిక సమాజంలో పోష్టికరమైన ఆహారం దొరకడమే కష్టంగామారుతున్న సమయంలో డ్రగ్స్, మత్తు పదార్థలలాంటివి వాడడంవలన నిండు నూరేళ్లు జీవించే వారు అర్ధాంతరంగా మధ్యలోనే జీవితాలను కోల్పోవడం జరుగుతుంది కనుక నేటి యువత డ్రగ్స్, మధ్యం పదార్థాలకు బానిపై నిండు నూరేల్ల జీవితాలను పోల్పోవలసి వస్తోంది కనుక లాంటివి వాడకుండా ఉండాలని అలాగే మండలంలో ఎవ్వరైనా డ్రగ్స్, గంజాయి లాంటిమత్తు పదార్థాలు వాడినా, అమ్మకాలు చేసిన అలాంటి ఆచూకి తెలియజేయడంవలన డ్రగ్స్ నివారణ జరుగడమేకాకుండా నిండునూరేల్ల జీవితాలను కాపాడినవారు అవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎసై సురేష్, అజయ్, విధ్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన పొన్నం అజయ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో సోమవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి బియ్యం, నిత్యావసరాలను అందించి ఆ కుటుంబానికి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మాట్లాడుతూ ఆ కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హరీష్ కుమారస్వామి, ప్రతినిధులు రత్నాకర్, భాస్కర్, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## అవోపా జిల్లా అధ్యక్షులుగా దొంతుల ఈశ్వరయ్య



**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ ఆర్య వైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) నూతన అధ్యక్ష్య పదవి ఎన్నికలు జిల్లా కేంద్రంలో పోటాపోటీగా జరిగాయి. కాకతీయ విశ్వవి ద్యాలయం గణాంక విభాగం విశ్రాంత ఉద్యోగి దొంతుల ఈశ్వరయ్య, హనుమకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత అధ్యాపకుడు ఇమ్మడి పుల్లయ్య మధ్య పోటీ జరిగింది. హనుమకొండ సుబేదారిలోని అవోపా భవనంలో బ్యాలెట్ పద్ధతిన ఈ ఎన్నికలు నిర్వహించారు. 1071 మంది ఓటర్లకు గాను 567 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈశ్వరయ్యకు 307, పుల్లయ్యకు 206 ఓట్లు వచ్చాయి. లెక్కింపు అనంతరం ఎన్నికల అధికారులు దేసు సదానందం, డాక్టర్ గన్ను నటరాజశేఖర్, మాడిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షు డిగా దొంతుల ఈశ్వరయ్య ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు మాట్లాడుతూ త్వరలోనే పూర్తి కార్యవర్గం నియమించి ప్రమాణ స్వీకారం చేయిస్తామన్నారు.

## రైతుల వ్యవసాయ ప్రణాళికపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం



**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** రైతుల వ్యవసాయ ప్రణాళికపై ప్రభుత్వంనికి చిత్తశుద్ధి లేదని, ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు రుణాలు పరికరాలు సరిపడా అందించే విధంగా సమగ్ర ప్రణాళిక రూపొందించి భూసార పరీక్షలు నిర్వహించడంలో ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లపు ఉపేందర్ రెడ్డి లు అన్నారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అధ్యక్షతన వరంగల్ ఓంకార్ భవన్ లో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలు పరిష్కార మార్గాలు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటిన్నర ఎకరాల్లో సాగు అయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా విత్తనాలు ఎరువులు సమకూర్చడంలో ప్రభుత్వం విఫలం చెంది నాణ్యతలేని నకిలీ విత్తనాలు మార్కెట్లో చలామణి అవుతున్నాయని, రైతాంగం తెలియక మోసపోతున్నారని, గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల ఎకరాల్లో నాణ్యతలేని విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, అలాగే రైతుల పంటల పెట్టుబడి కోసం పంట రుణాలను అందించే విధంగా రుణ ప్రణాళికను సైతం ప్రకటించక పోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య, రాష్ట్ర నాయకులు కుసుంబ బాబురావు ,ఏపూరి సోమన్న, నాగెల్లి కొమురయ్య, కుర్ర రవీందర్ గౌడ్, మారం నర్సింహారెడ్డి, వక్కల కిషన్ ,ధీరావత్ మోహన్ నాయక్, ఐతం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు జూలై 9 సార్వత్రిక సమ్మె నోటీసు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన నోటీసును హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌కు సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, సహాయ కార్యదర్శి పుల్లా అశోక్, సిఐటియు నాయకులు జే.శ్వేత, లీల వి.రమాదేవి, పి.పద్మ లు సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని పని భద్రత కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, జూలై 9న సార్వత్రిక సమ్మెను జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్నట్టు కలెక్టర్‌కు వివరించారు జిల్లాలోని కార్మిక వర్గం జూలై 9న సమ్మెలో పాల్గొంటున్నట్టు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో షాపింగ్ మాల్స్, హోటల్స్, ప్రైవేట్ హాస్పిటల్స్ లో కనీస వేతనాలు అమలు కావడం లేదని ఈఎస్ఐపిఎఫ్ ఇవ్వడం లేదని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు పరచడం లేదని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా లేబర్ అధికారులు కనీస వేతనాలను అమలు చేయించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు అమలు అయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా వారు కలెక్టర్ ను కోరారు.

**డిఎంహెచ్ఒకు సార్వత్రిక సమ్మె నోటీసు**

అలాగే తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్యకు జూలై 9 సార్వత్రిక సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసులు సిఐటియు నాయకులు ఇచ్చారు.

## ఎమ్మెల్యే నాగరాజును కలిసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు చందర్



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజును సోమవారం హనుమకొండ లోని ఎమ్మెల్యే గృహంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్ ను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్లాలని బొచ్చు చందర్ కు సూచించారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లను గెలిపించుటకు కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, హనుమకొండ నియోజవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పరకాల ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్ పి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిష్టయ్య, కొక్కిరాల తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/పరకాల:** తెలంగాణలోని రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసి రాజువలే జీవించేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. గడిచిన తొమ్మిది రోజుల వ్యవధిలో తెలంగాణ వ్యాప్తంగా తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు భరోసా నిధులు విడుదలచేయడం జరిగిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కోటి 49 లక్షల 39వేల 11 ఎకరాలకు రైతు భరోసా నిధులను తెలంగాణ ప్రభుత్వం వారి వారి ఖాతాలలో వేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులకు పదివేల రూపాయలు ఇవ్వగా కాంగ్రెస్ ప్రభుత్వం 12 వేల రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ రైతులు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నారని చైర్మన్ రాజిరెడ్డి అన్నారు. పరకాల ఉమ్మడి మండలంలో వేలాది మంది రైతులు ప్రభుత్వం అందించిన రైతు భరోసా నిధులను వ్యవసాయ అభివృద్ధి కోసం వాడుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు తప్పవని వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ (ఐపిఎస్) అదేశాల మేరకు వెంకటాపూర్ మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఎస్ఐ చల్ల రాజు ఆద్వర్యంలో అభయమిత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ అభయమిత్ర పోలిస్ అంటే ప్రజలకు, సహాయం చేయడానికి వారిలో భద్రత భావాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుందని, పోలిసులు రూపొందించిన ఒక కార్యక్రమమని,మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం, పోలీసులు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని,మాదకద్రవ్యాల వల్ల అనర్థాలు జరుగుతాయని, విలువైన జీవితం, ఆరోగ్యం కోల్పోతారని, సామాజిక జీవితంపై,ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. అలాగే వాహనలు నడుపుతూ హెల్మెట్ ధరించకపోతే కఠిన చర్యలు తప్పవని అన్నారు. సోమవారం పలు ద్విచక్ర వాహనాలకు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒలంపిక్ రన్ ప్రారంభించిన డిఇఒ



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఒలంపిక్ రన్‌ను జిల్లా వ్యవసాయాధికారి రామారావు నాయక్ పచ్చజెండా ఊపి ప్రారంభించడం జరిగింది. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఒలంపిక్ డే సందర్భంగా సోమవారం నెహ్రూ పార్క్ నుండి కలెక్టర కార్యాలయం వరకు ఒలంపిక్ రన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన శాఖ క్రీడల అధికారి వెంకట్రెడ్డి, సీఐ దామోదర్‌రెడ్డి, క్రీడా అసోసియేషన్ సభ్యులు మనోజ్‌కుమార్, హనుమంతరావు, గోర్‌సింగ్, రవి, అబ్బాస్, రంజిత్, సురేష్, రాజు, గుణవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతులతో సిఎంతో ముఖాముఖి: కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** వానాకాలం 2025కి సంబంధించి పంట సాగుకై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమచేసిన సందర్భంగా నేడు సాయంత్రం 6 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి హైధరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని కోసం ప్రతి రైతు వేధికకి ఒక నోడల్ ఆఫీసర్‌గా మండల స్థాయి అధికారిని నియమించి రైతు వేదికల వద్దకు పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, రైతులు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## త్వరలో ఇంటి నెంబర్ల సమస్యను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** పట్టణంలో మూడో విడుత ఇందిరమ్మ లబ్దిదారులు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మూడో విడుత ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జనరల్ బాడీ తీర్మాణాన్ని సీపీఎం బృందం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ వారం రోజులలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. పేదల ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కనీస సౌకర్యాలు కల్పించి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, నాయకులు అబ్రహం లింకన్, సుధాకర్, తిమోతి, పాల్గొన్నారు.

# ప్రైవేటు బస్సులోంచి ప్రభుత్వ పాఠశాలకు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ప్రైవేటు పాఠశాల బస్సులోంచి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేరిన సంఘటన మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామంలో సోమవారం పాఠశాల ప్రార్ధన సమయంలో జరిగింది. బడిబాటలో భాగంగా పర్వతగిరి గ్రామస్థులు, యువకులు మన ఊరిపిల్లలను మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటింటి ప్రచారం చేస్తున్న సమయంలో ఓ ప్రైవేటు పాఠశాల బస్సు ఎక్కిస్తున్న గ్రామానికి చెందిన మునీందర్ కుమార్తె రిక్షిక 3వ తరగతి విద్యార్థిని బస్సులోనుంచి దిగి ప్రభుత్వ పాఠశాలలో చేరడం జరిగింది. ప్రైవేటు బడికి పంపించవద్దని గ్రామస్తులు చల్ల వెంకన్న, అశోక్, నవీన్, సలీం, సాయి, మహేష్,నారాయణసింగ్, అబ్రహం విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించడంలో భాగంగా మునీందర్ తన కుమార్తెను పాఠశాలలో చేర్పించారు. సందర్భంగా జెడ్‌పిహెచ్‌ఎస్ పర్వతగిరి హెచ్‌ఎం మందుల శ్రీరాములు, పిఎస్ హెచ్‌ఎం లింగమూర్తి, ఉపాధ్యాయులు రవి, గీత, రామాచారి, హరి, రాధిక, గ్రామస్థులు మధు, సంపత్,నరేష్, రాజు, రంజిత్, రామన్న,కిరణ్, వేణు, అనిల్, యాకన్న పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి రూ.20వేలు ఆర్థికసాయం



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ తనకూతురు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని పాఠశాలలో చేర్పించిన కంబాలపల్లి సత్యనారాయణ ఉమా రాణి దంపతులు అందరికీ ఆదర్శంగా నిలిచారు. మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన సత్యనాయణ ఏకైక కూతురు భవిష్య పటేల్‌ను తమ సొంత గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించి జిలాకు, గ్రామానికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగానే జిల్లాలో మిషన్ మూడులో విద్యాశాఖ జిల్లా యంత్రాంగం గ్రామగ్రామాన బడిబాట కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. విద్యాకు అధిక ప్రధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో సాంకేతిక పరిజ్ఞానం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ క్లాసులు, అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు, పరిశుభ్రమైన తరగతి గదులు,డైనింగ్ హాల్ తదితర సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. అలాగే మహబూబాబాద్ జిల్లా 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్నులు, టీ షర్టులు బహూకరించారు. వారికి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి బొకేలు అందజేసి పాఠశాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిసి,ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ప్రముఖ విద్యావేత్త శ్రీనివాస్, డిపిఆర్‌ఓ రాజేంద్రప్రసాద్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పూర్ణచందర్, పరిమళ, మైసా శ్రీనివాస్,ఉప్పలయ్య, లక్ష్మి, రామసహాయం శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ రన్




**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో ఒలంపిక్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాస్కెట్‌బాల్ క్రీడాకారులు కాలేజీ గ్రౌండ్ నుంచి ఎన్‌టిఆర్ స్టేడియం వరకూ ఒలంపిక్ కాగడా చేతబట్టుకుని ఒలంపిక్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరి ముల్లంగి ప్రతాప్ రెడ్డి, డివైఎస్‌ఓ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు, యువత క్రీడలపట్ల మక్కువతో ఉండాలని, క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దారుఢ్యం, ఒత్తిడికి ఉపశమనం కలుగుతుందని, విద్యార్థులు తమ జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవచ్చని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావడానికి యువత, విద్యార్థులు కృషి చేయాలని, క్రీడల్లో నిత్యసాధన చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ కోచ్ వెలిశాల కుమారస్వామి, ఎంబిఏ అధ్యక్షులు మొగిలి ప్రసాద్‌రెడ్డి, ముల్లంగి మోహన్‌రెడ్డి, చీదిరాల శరత్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై శ్రద్ధ వహించండి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులు శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హితవు పలికారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల నుండి స్వీకరించిన వినతులను, క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా విభాగాల అధికారులు పెండింగ్లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని, దరఖాస్తులు రిపీట్ కాకూడదని అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో కొనసాగుతున్న చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యతతో జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం నిబంధనల మేరకు అంతర్గత రోడ్లు నిర్మించాలని, రోడ్డు నిర్మాణానికి ముందు తప్పకుండా మురుగు కాలువలు నిర్మించాలని సూచించారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్వహించబడే ఉద్యానవనాల్లో పచ్చదనం, లైటింగ్, ఆట వస్తువుల నిర్వహణ సక్రమంగా జరగాలని, అవసరం మేరకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 41, హెల్త్ సానిటేషన్ 12, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 09 టౌన్ ప్లానింగ్ 68 మంచినీటి సరఫరా 03, మొత్తం 133 ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సిఎంహెచ్‌ఓ డా॥ రాజారెడ్డి, డిఎఫ్‌ఓ శంకర్ లింగం, ఇంచార్జి ఎస్‌ఈ మహేందర్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్‌ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రాజేశ్వర్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన

**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వాజేడు ఎస్సై జక్కుల సతీష్ ఆధ్వర్యంలో మత్తు (డ్రగ్స్) పదార్థాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలు (డ్రగ్స్) అంటే హానికరమైన రసాయన పదార్థాలని, వాటిని వినియోగిస్తే వ్యసనానికి దారి తీస్తుందని, శారీరక, మానసిక ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని, ముఖ్యంగా డ్రగ్స్ అనే పదం చట్ట విరుద్ధమని, ఉత్పత్తి చేయడం, అమ్మడం నేరమని, డ్రగ్స్ కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డులకు మరమ్మత్తులు

**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లే దారి గుంతలు పడి బురదమయంగ మారి విద్యార్థులకు ఆటంకంగా ఉండడంతో వాజేడు గ్రామస్తులు, పోలీసుల ఆధ్వర్యంలో మరమ్మత్తుల కార్యక్రమాన్ని సోమవారం చేపట్టి గుంతలు పడి బురదమయంగా ఉన్న దారిపై కంకర (చిప్స్) పోసి చదును చేశారు.

అదే విధంగా సంతపాకల సెంటర్ లో గుంతలు పడి బురదమయంగా ఉన్న రోడ్డును కంకరతో నింపి స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్సై జక్కుల సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, సొసైటీ ఉపాధ్యక్షుడు వత్సవాయి జగన్నాథ రాజు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత అప్పగించే ఉత్తర్వులు నిలిపివేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల పనితీరును పర్యవేక్షించడానికి ఎస్జీటీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి బాధ్యతలు అప్పగించడం సరి కాదని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది విద్యారంగ తిరోగమన చర్య అనీ కావున వెంటనే ఈ ఉత్తర్వులను నిలిపివేయాలన్నారు.

## పాలకుర్తిలో ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జి వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపి మండల అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ నిజమైన దేశభక్తుడు, తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన దార్శనిక నాయకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, సోమేశ్వర్, పట్టణ అధ్యక్షులు సంతోష్, రవి, మహేష్, సునీల్, చేతన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు జాయ మల్లేశంపై ఎస్‌సి, ఎస్‌టి కేసు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామకు చెందిన కాంగ్రెస్ నాయకుడు జాయ మల్లేశంపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామకు చెందిన జర్నలిస్టు మరెడి వినయ్‌కుమార్‌ను ఈనెల 20న ఓ హోటల్‌లో టీ తాగేందుకు వెళ్లగా అదే సమయంలో జాయ మల్లేశం అక్కడే ఉన్నాడని అయితే గతంలో వీరిమద్య కొన్ని లావాదేవీలు జరిగిన క్రమంలో వినయ్‌కుమార్‌కు మల్లేశం రూ.3.5లక్షలు బాకీ ఉన్నాడన్నారు. ఆ డబ్బులను వినయ్‌కుమార్ అడుగడంతో ఎక్కడపడితే అక్కడ డబ్బులు అడుగుతావా అంటూ మల్లేశం ఆవేశంతో కులం పేరుతో దూషించాడన్నారు. వినయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు మల్లేశంపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** విద్యార్థులు, యువత, గంజాయి, డ్రగ్స్ ,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ అన్నారు. డ్రగ్స్ ఫ్రీ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి పట్టణ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ సీఐ మొక్కలను నాటి విద్యార్థులకు మాదకద్రవ్యాల ప్రభావం గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను డ్రగ్స్ దుష్పరిణామాల నుండి దూరంగా ఉండాలని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని భవిష్యత్తు కోసం నిర్మించుకోవాలని సూచించారు.

# డ్యాన్స్ మాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా డాన్స్ మాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా గణేష్, గౌరవ అధ్యక్షులు రమేష్, సానా సుధాకర్, డ్యాన్స్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ గా కాటారం రాకేష్ నాని మాస్టర్, ట్రెజరర్ శేఖర్ మాస్టర్, జనరల్ సెక్రెటరీ నరేష్ జీవ, జాయింట్ సెక్రెటరీ నిమో తిరుపతి, ఈసీ మెంబర్స్ లడ్డు రాకేష్, మహేష్, కళ్యాణ్, సౌంటి అనిల్, శ్రావణ్, బబ్లు, కుషల్, జగపతి, రఘు, సందీప్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డాన్స్ మాస్టర్ లు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం స్కూల్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**ప్రజాపక్షం, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో బెస్ట్ అవలైబుల్ స్కీం కింద చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థిని, విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలు గత మూడు సంవత్సరాల క్రితం బెస్ట్ అవైలబుల్ స్కీంలో ఎంపిక అయి పట్టణ కేంద్రంలోని స్థానిక లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో చదువుకుంటున్నారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం నుండి విడుదల కాకపోవడంతో ఈ ఏడాది పాఠశాల యాజమాన్యం మా పిల్లలను తరగతులకు హాజరు అవకుండా బయట కూర్చోబెట్టడం జరుగుతుందని తెలిపారు. దీంతో మా పిల్లల చదువుకు ఆటంకం ఏర్పడే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గత మూడేళ్ల నుండి బకాయి ఉన్న ఫీజులను చెల్లించి మా పిల్లలను చదువుకునే విధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత మూడేళ్ల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కీంకింద తమ పాఠశాలలో 50మంది విద్యార్థుల ఫీజులు ప్రభుత్వం మాకు చెల్లించలేదన్నారు. పెరిగిన నిత్యావసర ధరల దృష్ట్యా విద్యార్థులకు సరైన భోజనాన్ని అందించాలంటే కష్టంగా ఉందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ప్రజావాణిలో మొత్తం 64 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం చూపాలని తదుపరి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్డిఓ రవి, అధికారులు, పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఒలంపిక్ డే సెలబ్రేషన్స్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** అంతర్జాతీయ ఒలంపిక్ డే సెలబ్రేషన్స్ లో భాగంగా పోచం మైదానం చౌరస్తా నుండి ఓ సిటీ స్టేడియం వరకు ఒలంపిక్ డే రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామ్ రెడ్డి, జడ్పీ సీఈఓ పాల్గొన్నారు. క్రీడా రంగం ద్వారా కేవలం ఆరోగ్యమే కాదు దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించడానికి అవసరమైన క్రీడా నైపుణ్యాలను తీర్చిదిద్దుకోవడానికి అవకాశాలను ఇవ్వడంతో పాటుగా జీవితం గమనంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి కావలసినటువంటి నైపుణ్యాలను కూడా నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. 140 కోట్ల జనాభాలో మనం ఎన్ని పత కాలను సాధించామ అనే ప్రశ్న కంటే మనవంతుగా మన ఇంట్లో ఉన్న పిల్లలను ఎంతమందిని క్రీడారంగానికి పరిచయం చేస్తున్నాము. అనే ప్రశ్నను ఎవరికి వారు వేసుకోవాలని అన్నారు. క్రీడారంగంలో ఉన్నటువంటి ఉపయోగాలను అర్థం చేసుకొని తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడలు ఆడే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ గారైన బి.కైలాష్ యాదవ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ గారైన బొమ్మినేని రవీందర్ రెడ్డి, రైసింగ్ సన్ విద్యా శాఖ చైర్మన్ గారైన షణ్ముఖ చారి, డివైఎస్ఓ కోచ్ లు సిబ్బంది, చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మరియు వివిధ పాఠశాలల నుండి దాదాపు 400 మంది విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్ పాల్గొన్నారురన్ ముగిసిన తర్వాత ఓ సిటీ స్టేడియం నందు క్రీడాకారులకు మెడల్స్ ని ముగింపు కార్యక్రమ ముఖ్య అతిథి బొమ్మినేని రవీందర్ రెడ్డి గారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.

# నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోండి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పరిధిలోని కాకతీయ యూనివర్సిటీ (కేయుసి) ఫిల్టర్ బెడ్ తో పాటు దేశాయిపేట ప్రాంతంలో గల ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను కమిషనర్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఫిల్టర్ బెడ్ లో నీటి లభ్యత, నీటి నాణ్యత నిర్ధారణ పరీక్షల తీరు తదితర అంశాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోర్ సిటీ తో పాటు విలీన గ్రామాలకు నీరు సరఫరా అయ్యే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కేయూసి ఫిల్టర్ బెడ్ సందర్శన క్రమంలో ఇట్టి ఆవరణలో గల రీసైక్లింగ్ హబ్ (సెంట్రల్ హబ్) ను కమిషనర్ సందర్శించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ డా॥ రాజారెడ్డి, ఈ ఈలు శ్రీనివాస్, రవికుమార్, డిఈ లు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి ఏఈ లు హరికుమార్, సరిత, శానిటరీ సూపర్ వైజర్ నరేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు భాషా నాయక్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా పేదవాడికి అండ

**ప్రజాపక్షం/నెక్కొండ :** కాంగ్రెస్ పార్టీ జెండా పేదవారికి అండగా ఉంటుందని వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి ప్రసాద్ అన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నదని మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్లకు ఆయన భూమి పూజ చేసి నా సందర్భంగా అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదవారి సొంత ఇంటి నిర్మాణం కలను నిజం చేస్తూ ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నదని చాలా సంవత్సరాల నుంచి ఇల్లు లేని కారు ఎదురుచూస్తున్న ప్రభుత్వ గృహాల మంజూరు ఇందిరమ్మ పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి అందిస్తున్నాదని అందుకే కాంగ్రెస్ పార్టీ జెండా పేదవారికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యుడు బుద్ధి మాధవరెడ్డి ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించి హక్కును చేర్చుకుంటూ అని ఆశ భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో దయ్యాల సదానందం, శ్రీ రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మ రెడ్డి సుధాకర్ రెడ్డి, ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బొమ్మెర పోయిన రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఈదునూరి ప్రభాకర్, కక్కర్ల నాగయ్య, కొండ పట్టణ మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ పాషా ఎండి అబ్దుల్ రహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి కుసుమ చెల్లి కేశవులు పోలిశెట్టి భాను ప్రకాష్ ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రావు రామారావు శిరీష రాము, నేతుల సారంగపాణి, గంధం సుజాత రాజు, పాల్గొన్నారు.

# మాంటిస్సోరి హై స్కూల్‌లో సోషల్ అవేర్నెస్



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొని పట్టణ కేంద్రం లోని మంటిసోరి హై స్కూల్ ఆవరణలో సోషల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నెక్కొండ సిఐ శ్రీనివాస్, ట్రైని ఎస్సై కళ్యాణ్ విద్యార్థులకు సైబర్ క్రైమ్ సోషల్ అవేర్నెస్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ప్రిన్సిపల్ కొత్త మధుకర్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు అవసరమని విద్యార్థులు మొక్కలను నాటాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ తాటిపర్తి అంజన్ రెడ్డి, డాక్టర్ ఆర్ ఆనందరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, హెడ్ కానిస్టేబుల్ అక్బర్, బి.రమేష్, స్వామి, బి.తిరుపతి, బి.అనూష పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని వివిధగ్రామాలలో రోజువారి విధినిర్వహణలో బాగంగా పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ కార్యక్రమంలో బాగంగా సోమవారం కానిస్టేబుల్ డి దేవరాజు,హోమ్‌గార్డు తిరుపతి విధులునిర్వహిస్తుండగా కమ్మరిపేట గ్రామంలో ధర్మసాగర్‌కు చెందిన కంది కుమార్ అనేవ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌తో ఇసుక రవాణా చేయుచున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని గ్రామంలో ఇద్దరు పంచ్‌ల ఆద్వర్యంలో విచారణచేసి వేలేరు పోలీస్ స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసునమోదు చేయడం జరిగిందని ఎస్సై ఎ సురేష్ తెలిపారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి నివాళులు

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** బీజేపి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో 370 ఆర్టికల్‌ను వ్యతిరేకించి జమ్మూకాశ్మీర్‌లో రాష్ట్రానికి ప్రత్యేక హోదాని శ్యామ్ ప్రసాద్ వ్యతిరేకించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామ్ నర్సింహారెడ్డి, రాం బ్రహ్మాచారి, రాజు, నాగభూషణం, మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర కమిటి సభ్యుడు రవి కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాప్రతినిధులు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడువుల్లో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ కుటుంబ సభ్యులను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి,మాజీ కార్పోరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ల.బీజేపి రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళి గౌడ్ సోమవారం రవి స్వగ్రామమైన మండలంలోని వెలిశాలకు వచ్చి గాజర్ల రవి చిత్ర పటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి,మాజీ ఎంపిపి రెడ్డి మాల్లారెడ్డి, బందెల నరేష్,యండి అఫ్జల్, జెండా రాఖేష్, జూపాక భాస్కర్, నారగోని కుమార్‌గౌడ్, రాజన్న,జీవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యుడిగా ఉపేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు:** టీపీటీఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యునిగా సూరం ఉపేందర్‌రెడ్డి ఎంపిక కావడంతో టీపీటీఎఫ్ తొర్రూరు మండల శాఖ అధ్యక్షుడు కొండం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఏపీటీఎఫ్, నేడు టీపీటీఎఫ్‌లో వివిధ హోదాల్లో పని చేసి మహబూబాబాద్ జిల్లా తొలి ప్రధాన కార్యదర్శిగా సంఘం బలోపేతం కోసం కృషి చేసి తొర్రూరులో టీపీటీఎఫ్ భవన్, మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో టీపీటీఎఫ్ భవన్ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సూరం ఉపేందర్‌రెడ్డి ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యునిగా ఎంపిక కావడం హర్షనీయమన్నారు.

## హుస్నాబాద్‌లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



ప్రజాపక్షం/హుస్నాబాద్ :భారతీయ జన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యాంప్ర సాదు ముఖర్జీ బలిదాన్ దావాస్ సంద ర్భంగా హుస్నాబాద్ బిజెపి పట్టణ అధ్య క్షుడు బత్తు శంకర్‌బాబు ఆధ్వర్యంలో సో మవారం అక్కన్నపేట చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివా ళ్లు అర్పించారు. ఈ సందర్భంగా శంకర్ బాబు మాట్లాడుతూ ముఖర్జీ రాజకీయ నీతిజ్ఞునిగా భారతదేశపు గొప్ప జాతీ యావాదిగా మంచి పేరుప్రఖ్యాతి సంపా దించాడని అన్నాడు. 1944లో హిందూ మహా సభ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అనంతరం దేశంలో తాత్కాలిక ప్రభుత్వ ం ఏర్పాడి నప్పుడు అయన కేంద్ర మంత్రి గా ఎన్నికయ్యారు. లియాకత్ అలీ ఖాన్ తో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం పై విభేదించి తన మంత్రి పదవికి రాజీ నామ చేశారు. అనంతరం 1951లో అక్టో బర్‌లో భారతీయ జనసంఘ పార్టీనిస్థా పించి ఆపార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికయ్యా రు. భారతదేశంలో జమ్మూకాశ్మీర్ విలీన ం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన నాయకుల్లో ముఖర్జీ ఒకరని అన్నారు. నే టి ప్రధాని నరేంద్రమోడి 2019లో జ మ్మూకాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తు తీసుకున్న నిర్ణయం 370 ఆర్టికల్ రద్దుతో ముఖర్జీ ఆశయం నెరవేరిందని అన్నారు. ఈ దేశం కోసం ముఖర్జీ ఎంతో చేశారని పేర్కొంటు అయన అడుగు జాడల్లో నడ వాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో బిజెపి నాయకులు పాల్గోన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కలెక్టర్ పరిశీలన



ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్ :నిజా మాబాద్ నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, లబ్ధిదారుల దరఖాస్తుదారులు సర్వేను జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ పరిశీలించారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషన ర్‌తో కలిసి ధర్మపురి హిల్స్ లో లబ్ధిదారుల ఎంపికను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎలాంటి అవకతవకలకు పాల్పడ కుండా నిజమైన లబ్ధిదారులకు అర్హత కలి గిన వారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం వర్తించేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, నార్త్, సౌత్ తహసీల్దార్లు విజయ్ కాంత్, నార్త్ అండ్ సౌత్ సర్వేయర్లు, సర్వే సూపర్‌వైజర్లు, మునిసిపల్ సిబ్బంది, వార్డు మెంబర్లు తది తరులు పాల్గొన్నారు.

## జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీకి నివాళి

### బిజెపి మండల అధ్యక్షుడువెంకటేష్ గౌడ్



ప్రజాపక్షం/మనోహరాబాద్:మండల కేంద్రమైన మనో హరాబాద్ జాతీయ రహదారి వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి సోమవారం జనసంఘ్ వ్యవ స్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, కాశ్మీర్ కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు.నేడు భారతదేశంలో కాశ్మీర్ అంతర్భాగంగా ఉందంటే ముఖర్జీ బలిదానమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్ప జాతీయవాది ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేంద్ర చారి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటోళ్ల సాయి కిరణ్ గౌడ్, జిల్లా నాయకులు పురం మహేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ ఐలయ్య, టౌన్ ప్రెసిడెంట్ శ్రీశైలం, బూత్ కమిటీ అధ్యక్షులు సందా ప్రవీణ్ యాదవ్, కళ్ళకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్, ఎర్ర కృష్ణ, నాగు ముదిరాజ్, నేతికుంట గణేష్, వడ్ల ప్రవీణ్ చారి, సదశి వుడు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాపక్షం/నిజాంపేట్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిజాంపేట మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన రాగుల మల్లవ్వ, కాకి రుక్మవ్వ, కాకి ఎల్లవ్వ, తుమ్మల నరసవ్వ, జంగి శోభ, అల్లకుంట రామవ్వ, అందే యశోద, లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో సోమవారం గ్రామ కార్య దర్శి వెంకట నరసింహారెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోయించడం జరి గింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కృత నిశ్చయంతో ఇందిర పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇండ్లు లేని పేద వారికి ఇండ్లు నిర్మించి ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ గృహ నిర్మాణానికి సహకరిస్తున్న సహకరిస్తున్న మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మద నపల్లి రోహిత్ రావు కు చల్మెడ గ్రామ ప్రజల పక్షాన కా ంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ తుమ్మల ర మేష్, తిరుమలనాథ స్వామి ఆలయ డైరెక్టర్ బాజా రమేష్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా పేదవాడికి అండ

ప్రజాపక్షం/నెక్కొండ :కాంగ్రెస్ పార్టీ జెండా పేదవారికి అండగా ఉంటుందని వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి ప్రసాద్ అన్నారు. పేద ప్రజ లకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నదని మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్లకు ఆయన భూమి పూజ చేసి నా సందర్భంగా అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదవారి సొంత ఇంటి నిర్మాణం కలను నిజం చేస్తూ ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ అర్హులంద రికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నదని చాలా సంవ త్సరాల నుంచి ఇల్లు లేని కారు ఎదురుచూస్తున్న ప్రభుత్వ గృహాల మంజూరు ఇందిరమ్మ పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి అందిస్తున్నారని అందుకే కాంగ్రెస్ పార్టీ జెండా పేదవారికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట శాస నసభ్యుడు దొంతి మాధవరెడ్డి ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించి హక్కును చేర్చుకుంటూ అని ఆశ భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో దయ్యాల సదానందం, శ్రీ రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్ము రెడ్డి సుధాకర్ రెడ్డి, ఆంజనేయ స్వామి దేవా లయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బొమ్మెర పోయిన రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఈదునూరి ప్రభాకర్, కక్కర్ల నాగయ్య, కొండ పట్టణ మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ పాషా ఎండి అబ్దుల్ రహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి కుసుమ చెల్లి కేశవులు పోలిశెట్టి భాను ప్రకాష్ ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రావు రామారావు శిరీష రాము, నేతుల సారంగపాణి, గంధం సుజాత రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె

ప్రజాపక్షం/నర్సాపూర్:దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియూ మెదక్ జిల్లా ఉపాధ్య క్షులు కడారి నాగరాజు కోరారు. సోమవారం నర్సాపూర్ అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం లో సీనియర్ అసి స్టెంట్ హాఫిజా బేగం కు సమ్మె నోటీస్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వేగవంతంగా అమలు చేయాలని భావిస్తున్నదని, అందులో భాగంగానే కార్మిక వర్గం పోరాటం చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని వేగవంతం చేస్తున్నదన్నారు. ఇది అమల్లోకి వస్తే భారత కార్మిక వర్గం త్యాగాలతో సాధించుకున్న హక్కులన్నీ, హరించబ డతాయని, కార్మికులకు ఎలాంటి చట్టాలు హక్కులు లేకుండా చేసి కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టాలని, బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నారు. వీటితోపాటు ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటీకరణకు అప్పగించి కార్పొరేట్, పెట్టుబడిదారులకు ప్రయోజనం కలిగించే విధంగా లేబర్ కోడ్లలో వారికి అనుకూలంగా చట్టాలను మార్చడం జరిగిందని, నాలుగు లేబర్ కోడ్ లో పారిశ్రా మిక సంబంధాల కోడ్ వేతనాల కోడ్ వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ సామాజిక భద్రత కోడ్లుగా రూపొందించారు. ఇందులో కనీస వేతన నిర్ణ యాన్ని ప్రభుత్వాల యాజమాన్యాల దయ దక్షిణాన వరకు వదిలేశారని, నాలుగు లేబర్ కోడ్లు అమలు అయితే కార్మికులు కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కును కోల్పోతా రని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు ప్రమాద భద్రతలు ఉద్యోగ భద్రత అడిగే హక్కులను పూర్తిగా హరిం చకపోతాయని, కేంద్ర ప్రభుత్వం కార్మికులను నిరుద్యోగు లకు ప్రయోజనం కలిగించే విధంగా కాకుండా కేవలం గుత్తాపెటబడిదారులకు, యాజమాన్యాలకు ప్రయోజనం కలిగించే విధంగా ఈ చట్టాలను తీసుకొస్తుందని మండిప డారు.కార్యక్రమంలో అంగన్వాడీ సంఘం జిల్లా అధ్య క్షులు అన్నపూర్ణ, సువర్ణ, నాగలక్ష్మి, లక్ష్మి, స్వరూప, తది తరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాపక్షం/పాపన్నపేట:పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఏఎస్సై తుక్కయ్య కథనం మేరకు వివరాలు గ్రామానికి చెందిన చింతకుంట గంగయ్య (46) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల కొంతకాలంగా ప్రతి నిత్యం మద్యం సేవిస్తున్నాడు. ఈ నెల 15న సాయంత్రం మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. రోజు మద్యం సేవిస్తే ఎలా అని భార్య అనడంతో మనస్తాపం చెందిన అతను అదే రోజు మద్యంలో పురుగు మందు కలిపి సేవించాడు. ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు. ఇంట్లో వారు అడిగిన ఏమీ చెప్పలేదు. ఈ నెల 19న చికిత్స నిమిత్తం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కూతురు భవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఫ్లెమింగ్ లేబరేటరీస్ సేవలు అభినందనీయం:ఎంఇఒ



ప్రజాపక్షం/శివ్వంపేట:ఫ్లెమింగ్ లేబరేటరీ లిమిటెడ్ సేవలు అభినం దనీయమని ఎంఇఒబుచ్చ నాయక్ అన్నారు. మండలం పరిధి లోని నవాబ్ పేట యంపియుపియస్ పాఠశాల లో ఫ్లెమింగ్ లేబరేటరీస్ లిమిటెడ్ నవాబుపేట వారి సహకారంతో కంప్యూటర్ ల్యాబ్ ప్రారం భించడం జరిగింది. అలాగే సుమారు 120 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ కిట్స్ అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.బుచ్చనాయక్, ఫ్లెమింగ్ లేబరేటరీస్ లిమిటెడ్ ప్రతినిధులు రాం కుమార్ రాజేంద్ర ప్రసాద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్చా నాయక్, కంపెనీ యజ మాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం.విజయలక్ష్మి, పాఠశాల హెచ్‌యంఆర్ బాబా, యస్‌సి కాలని హెచ్‌యం.సుందరి, నర్సాగౌడ్, రామచంద్ర రెడ్డి, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాపక్షం/శివ్వంపేట:శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కవిత వినూత్న బోధనలో రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయికి వెళ్లినం దుకు వారికి గ్రామ ప్రజలు సన్మానం చేయడం జరిగింది. ఢిల్లీలో ఆమె బోధనను వినిపించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేష్, ఉప సర్పంచ్ నాగేశ్వర్ రావు, ఉపాధ్యా యులు సత్యం మరియు యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల మూత్రశాలల సందర్శన



ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్ :జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నిజామాబాద్ ఆధ్వర్యంలో సారంగపూర్ ప్రభుత్వ పాఠశాలలో బడి పిల్లలకు మూత్రశాలలు లేవని తెలిసి డిఎల్ఎస్ఏ జిల్లా సెక్రెటరీ జిల్లా న్యాయమూర్తి ఉదయ భాస్కర్ రావు, డిఎల్ఎస్ఏ సిబ్బందితో సంద ర్శించారు. సోమవారం సారంగపూర్ ప్రభుత్వ పాఠశాలను సంద ర్శించి అక్కడి పరిస్థితులను గమనించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులు, బాత్రూంల విషయమై పాఠశాల విద్యార్థినిల ఇబ్బందు లను, అధ్యాపకుల మూత్రశాలల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు విషయం ఉన్నతాధికారులకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో డిఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ శైలజ, జిల్లా విద్యాధి కారి అశోక్ కుమార్, డిఎల్ఎస్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైలారం గ్రామంలో దొంగల బీభత్సం

**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఆదివారం రాత్రి దొంగతనం కలకలం రేపింది. గ్రామస్థుల, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఉన్నాయి. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన తుమ్మ సావిత్రమ్మ మెడలో ఉన్న మూడు తులాల బంగారం గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు గత రాత్రి అహరించి పారిపోయారన్నారు. బాధితురాలు సావిత్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్యం రాజేందర్ తెలిపారు.

## ఘనంగా శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఎలమంటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మధు, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/కొహెడ:**సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించి,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజెపి కొహెడ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జీవితం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు.ఆయన ఆలోచన విధానాలు ముందు చూపుకు నిదర్శనమని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య, వివిధ బాధ్యతల్లో ఉన్న నాయకులు మ్యాకల రజనీకాంత్‌రెడ్డి, గుగ్గిళ్ళ శ్రీనివాస్, రామంచ రాంచంద్రరెడ్డి, అన్నాడి లక్ష్మారెడ్డి, వేముల రమేష్, నరాల శ్రీకాంత్,అజయ్, బండ సుమన్, సతీష్, ముంజ సాగర్, శ్రీకాంత్‌రెడ్డి, సంపత్, భీంరెడ్డి లక్ష్మారెడ్డి, పందిపల్లి రవితేజ, దానబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొహెడ తహసీల్దార్‌కు శాలువతో సన్మానం



**ప్రజాపక్షం/కొహెడ:**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కొహెడ మండలశాఖ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన కొహెడ తహసీల్దార్‌ను శాలువతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ కొహెడ మండల సీనియర్ నాయకులు తాళ్లపల్లి ఎల్లయ్య, బండారి లక్ష్మణ్, బోనగిరి శంకర్, మెతుకు బాల్‌రెడ్డి, సల్ల సత్తిరెడ్డి, వేల్పుల మల్లయ్య, రడపు శ్రీను, పిల్లి రజిని, చిట్యాల శేఖర్ తదతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:**బడిబాట కార్యక్రమంలో బాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం జిల్లాలోని ఎంఈఓలు కస్తూరిబా పాఠశాలల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ బడిబాట కార్యక్రమం మన ఊరు .. మనబడి పాఠశాల విద్య పటిష్టత కోసం తీసుకోవాల్సిన చర్యలపై అదికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని గ్రామాలతో పట్టణాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకుప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు వార్షిక విద్యా క్యాలెండర్‌ను పూర్తిగా అమలు చేయాలని, తనిఖీలో వెళ్లినప్పుడు సమస్యలను విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా మధ్యలో చదువు కోనడం ఆపివేసి బాలికలను ఆయా మండలాలోనూ కస్తూరిబా పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు చర్యలు తీసకోవాలన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ పటిష్టత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నందున క్షేత్ర స్థాయిలో ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా పథకాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాల్సిన బాధ్యత మండల విద్యాధికారులది అన్నారు. ఎంఈఓలో ప్రతి రోజు కనీసం రెండు పాఠశాలలు తనిఖీ చేయాలన్నారు. వివిధ కళాశాలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ అదికారి వెంకటేశ్వర్లు,జిల్లా ఇంటర్మీడియట్, విద్యాశాఖ అధికారి గోవిందరావు , జటీ ఈడబ్ల్యు ఐడిసి అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఎంఈఓ సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## "వన మహోత్సవం" లక్ష్య సాధనకు ప్రణాళిక బద్ధంగా కృషి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:**వన మహోత్సవ కార్యక్రమం కింద నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాదించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ డిఎఫ్ఓ శ్రీదర్, పిడి డిఆర్డీఓ జ్యోతి లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా 2025 2026 వార్షిక సంవత్సరానికి ఆయా శాఖల వారీగా వన మహోత్సవం కింద నాటాల్సిన మొక్కలకు సంబందించిన లక్ష్యాలను నిర్దేశించారు. ఆయా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాదించుందుకు చొరవ చూపాలని ఆయన అదికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీలు ,మున్సిపల్‌పట్టణాలలో మొక్కలు నాటేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. వన మహోత్సవం ను ప్రాదాన్యత అంశంగా భావిస్తూ నిర్ణీత గడువు లోపు లక్ష్యం పూర్తి చేసేలా అన్ని ఏర్పాట్లతో సన్నద్ధం అయి ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు సూపర్వైజర్ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లినప్పుడు తప్పని సరిగా నర్సరీలను ,వైకుంటదామాలు ,ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించాలని అన్నారు. నాటిన మొక్కలు స్థితిగతులను తప్పనిసరిగా పరిశీలన చేయాలని వనమహోత్సవం అమలుతీరును పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. నాటిన మొక్కలు ఏ స్థితిలో ఉన్నాయన్నది తెలియజేస్తూ వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అదికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు ప్రతి గ్రామ పంచాయతీని విధిగా సందర్శించి మొక్కలు పెంపకాన్ని పరిశీలించలన్నారు. నాటిన మొక్కలకు జియో టాకింగ్ తప్పని సరిగా ఏర్పాటు చేయాన్నారు. ఎక్కడైనా మొక్కలు ఎండిపోయి అనవాళ్లు కోల్పోతే అందుకు గల కారణాలను అన్వేషించాలని ఆ తప్పిదాలు మళ్లీ పునరావృత్తం కాకుండా జగ్రత్తలు తీసుకోవాలని హితువు పలికారు. పచ్చదనాన్ని పెంపొందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున నాటినప్రతి మొక్కను సంరక్షించేలా పకడ్బంగా చర్యలు చేపట్టాలని అప్పుడే వన మహోత్సవం లక్ష్యం సిద్దిస్తుందన్నారు . వన మహోత్సవం అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా అంకిత భావం సమన్వయంతో పని చేస్తు నిర్ణీత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆయన అధికారులకు హితువు పలికారు. సమీక్షా సమావేశంలో అన్ని శాఖల జిల్లా అదికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాతీలకు నిధులు లేవు నిలిచిపోయిన ట్రాక్టర్లు



**ప్రజాపక్షం/రేగోడ్:**మండల పరిధిలోని అయ గ్రామ పంచాయిలో నిధులు లేకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోతున్నాయి ప్రతి పంచాయితీ ప్రతి కి మూడు నుంచి ఐదు లక్షలు పభుత్యం నుంచి రావాల్సి ఉందని అందుకు అని పనులు చేయిలెక పోతున్నామని గ్రామ కార్యదరుశలు అంటున్నారు రేగోడ్ మండలంలోని 18 గామ పంచాయతీల పరిస్థితిలు నిధులు లేక పనులు చేయలేక అవస్థలు పడుతున్నారు ఇప్పటికే ట్రాక్టర్లకు డీజిల్ లేక ఎక్కడి అక్కడే నిలిపివేశారు గ్రామాల్లో పారిశుధ్యం పనులు కూడా అస్తవ్యస్తంగానే మారాయి పారిశుద్ధ్య కార్మికులకు రావాల్సిన వేతనాలు మూడు నెలలుగా నిలిచిపోయి ప్రభుత్వం నుంచి నిధులు వస్తే గాని గ్రామపంచాయిలో లేకపోతున్నట్లు తెలుస్తోంది ఈ విషయమై ఎంపీడీవో సీతారామవ్వ వివరణ కోరగా గ్రామపంచాయతీలో ఖర్చు చేసిన నాధులు రావాల్సి ఉందని అన్నారు ట్రాక్టర్లను రోజు కాకుండా వారం వారంలో ఒక రోజు నడిపించి చెత్తను డంపింగ్ యాడ్ లో వేయిస్తామని అన్నారు ట్యాంకులను వారం క్లీన్ చేయిస్తున్నామని బ్లీచింగ్ పౌడర్ గ్రామపంచాయతీలో సిద్దంగా ఉందని తెలిపారు గ్రామ పరిశుద్ధ కార్మకుల వేతనాలు పెండింగి లో ఉన్నాయని తెలిపారు.

## మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు నాశనం

**ప్రజాపక్షం/కొహెడ:**మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు నాశనం అవుతుందని కొహెడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అభిలాష్ అన్నారు.సోమవారం కొహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్కూల్ టీచర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖీ కార్యక్రమం

### జిల్లా వ్యవసాయ శాఖ డాక్టర్ శివప్రసాద్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:**వానాకాలం 2025 కి సంబందించి పంట సాగకై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతు ఖాతాలో జమ చేసిన సందర్భంగా నేడు (24 జూన్ ) సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అదికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని 56 రైతు వేదికలలో పండుగ వాతావరణం లో నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద అందుకు తగిన ఏర్పాటు చేస్తున్నట్లు డిఏఓ పేర్కొన్నారు. ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అదికారులు నియమించి రైతు వేదికల పద్దకు ప్రజాప్రతినిదులు రైతులుచేరుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లాలో 3,32,955 మంది రైతులకు రైతు భరోసా రూపాయలు 383.47 కోట్ల రూపాయలు వారి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. జిల్లాలోని రైతులందరూ సంబందిత రైతు వేదికలలో ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/ కొండాపూర్;**రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కోరకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని తీసుకొచ్చింది. హామీల్లో చెప్పిన విదంగా ఈ పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చి రాష్ట్రంలోని ఇల్లు లేని వారిని గుర్తించి వారికి 5 లక్షల ఆర్థిక సహాయం అందించనుంది. ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమం కూడా ప్రారంభించి పట్టా సర్టిఫికెట్ లు అందచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ తమసీల్దార్ బి. అశోక్ ఎంపిడిఓ సత్తయ్య, ఆత్మకమిటీ చైర్మన్ వైప్రభు కొండాపూర్ మాజీ ఎంపిటీసి నరసింహా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింలు పంచాయతీ సెక్రటరీ కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ మండలప్రధాన కార్యదర్శి నర్సింలు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ. 51 వేలు అందజేత

**ప్రజాపక్షం/ కొండాపూర్ :** మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న బీరప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తన తండ్రి సిరిగిరి వీరయ్య జ్ఞాపకార్థం రూ. 51 వేల రూపాయలను బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రదానకార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి ఆలయ కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలకు నగదును అందజేవారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ మా స్వగ్రామమైన మల్లేపల్లిలో బీరప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయం అందజేయడం చాలా సంతోషకంగా ఉందని తమ తండ్రి కీ.శే. సిరిగిరి వీరయ్య జ్ఞాపకార్థం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిగిరి వారి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## జులై 9న నిదేశ వ్యాప్త సమ్మె



**ప్రజాపక్షం/తొర్రూరు :** అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ మండల కమిటీ సమావేశాన్ని మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కుంట ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేసేందుకు కుట్రలు పన్నుతుందని ఆ కుట్రలను తిప్పికొట్టాలన్నారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారీ వ్యవస్థ కోసం అంబానీ, ఆదానీలకు కొమ్ముకాస్తూ బడుగు, బలహీన వర్గాల ప్రజలను, కార్మికులను నట్టేట ముంచేందుకు కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేయాలని చూస్తుందని విమర్శించారు. ప్రతీ ఒక్క కార్మికుడు నడుం బిగించి కార్మిక చట్టాల పరిరక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేళశంలో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్, సీఐటీయూ నాయకులు , భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యాకయ్య, రాములు, హమాలీ వర్కర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.